POSTAL REG NO GDP-38/2017-2019

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంచిక 21

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

25 మే 2017, 28 షఅబాన్ 1438 హి.ఖ, 25 హిజ్రత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**మానవులకు హితోపదేశంగా స్పష్టమైన నిరూపణలతో ఖుర్ఆన్ రమజాన్ మాసంలో అవతరింపబడినది.**

రమజాన్ మాసం వచ్చినచో స్వర్గపు ద్వారములు తెరువబడును, నరకపు ద్వారములు మూయబడును. మరియు షైతాన్‌ను బంధించడం జరుగుతుంది.

**ఉపవాసమనగా కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే గాకా సదా దైవ ద్యానంలో నిమగ్నమై యుండవలెనను. తద్వారా దైవ ప్రసన్నత మరియు ప్రాపంచిక విముక్తి లభించును.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝ اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ ؕ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ ؕ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ؕ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۫ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝ وَاِذَا سَاَلَكَ عِبَادِيْ عَنِّيْ فَاِنِّيْ قَرِيْبٌ ؕ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِيْ وَلْيُؤْمِنُوْا بِيْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ۝ (سورة البقرة: ۱۸۴ تا ۱۸۷)

"ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలెయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకు ఉపవాస నియమము విధించబడినది. (ఈ ఉపవాస నియమము ) నిశ్చిత దినములకే పరిమితమైనది. కాని మీలో ఎవరికైనా అనారోగ్యమున్నా గాని, ప్రయాణమందున్న గాని ( ఆ దినములలో ఉపవాసము చేయక ) మరెప్పుడైనను ఉపవాసమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. సామార్థ్యమున్న వారు ఒక పేదవానికి అన్నము తినిపించుట పరిహారము. ఎవరైనను సత్కార్యము చేసినచో అతనికి అది చాలా మంచిది. మీరు తెలిసి ఉపవాస నియమము పాటించినచో మీకది మంచిది.

మానవులకు హితోపదేశంగా స్పష్టమైన నిరూపణలతో ఖుర్ఆన్ రమజాన్ మాసంలో అవతరింపబడినది. అనారోగ్యముగా ఉన్నను, ప్రయాణం నందున్నను, ఈ మాసము నందు ఉపవవాస నియమము పాటించని వారు ఇతర రోజులలో పాటించి నియమిత ఉపవాస నిష్ఠను నిర్వర్తించ వలసి యుండును. మీకు ఈ సౌకర్యము కల్గించుట అల్లాహ్ ఉద్దేశము, ( మీకు కష్టము కల్గించుట కాదు). ( ఈ సౌకర్యమును వినియోగించుకొని) ఉపవాస నియమమును నిర్వర్తించి అల్లాహ్ మహిమను కొనియాడుము. అతని ఉపదేశము పాటించుము. అతనికి కృతజ్ఞుడవై యుండుము.

నన్ను గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీ విట్లనుము). నేను (మీ) సమీపమునందే యున్నాను, నేను ఆరాధకుని ప్రార్థనను స్వీకరింతును. ((ప్రార్థనలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశములను వినవలయును. నా యందు విశ్వాసం ఉంచవలెయును. "

**(అల్ బఖర: 184-187)**

## హదీస్ షరీఫ్

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- రమజాన్ మాసం వచ్చినచో స్వర్గపు ద్వారములు తెరువబడును, నరకపు ద్వారములు మూయబడును. మరియు షైతాన్‌ను బంధించడం జరుగుతుంది.

**( బుఖారి కితాబు స్సౌమ్, అల్ యఖాలు రమజాన్ అవ్ షహరు రమజాన్)**

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియ జేయుచున్నాడు, మానవుని ప్రతి పని అతని కొరకు మాత్రమే, కాని రోజా నా కొరకు. నేనే స్వయముగా ఆ రోజాకు ప్రతిఫలమును. అనగా అతని పుణ్యమునకు బదులు అతనికి నేనే ప్రత్యక్షమగుదును. రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా ఉపవాసము పాటించుచున్నచో వారు అశ్లీలములు పలుకరాదు. అల్లరి పనులు చేయరాదు. ఇతరులేవరైనా జగడ మాడినచో నేను ఉపవాసము ఉన్నానని తెలుపవలెను. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. ఉపవాసుని నోటి నుండి వచ్చు వాసన అల్లాహ్ సన్నిదిలో కస్తూరి సువాసన కన్నా పవిత్రమైనది. ఎందుకనగా అతను ఈ స్థితిని కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు ఏర్పర్చుకొనెను. ఉపవాసునికి రెండు సంతోషములు గలవు. ఒక సంతోషం అతనికి ఉపవాస విరమణ సమయంలో కలుగగా, రెండవది ఉవవాసాల మూలముగా అతనికి అల్లాహ్ సామీప్యం లభించినప్పుడు కల్గుతుంది. **( బుఖారి)**

## ఉపదేశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

"ఉపవాస వాస్తవికతను గూర్చి ప్రజలు అజ్ఞానులై యుండిరి: వాస్తవమేమనగా ఏ దేని ప్రాంతాన్ని ఒక వ్యక్తి సందర్శించనప్పుడు, ఒక లోకమును గూర్చి అతనికి ఎలాంటి అవగాహన లేనప్పుడు అతడు అక్కడి పరిస్థితులను గూర్చి ఏమని చెప్పగలడు. మానవుడు ఆకలి దప్పికలతో ఉండడమే ఉపవాసము కాదు. ఈ రోజాకు ఒక వాస్తవికత, ఒక ప్రత్యేకత గలదు, అవి కేవలం అనుభవం వలనే తెలియును. ఎంత తక్కువగా భుజించినచో అంత ఎక్కువగా ఆత్మ పరిశుద్ధింపబడునని మానవుని స్వభావంలోనే గలదు. ఫలితముగా దేవుని ప్రేరణ శక్తులు అధికమగును. ఉపవాసాల ద్వారా అల్లాహ్ లక్ష్యమేమనగా ఒక ఆహారమును తగ్గించి మరొక ఆహారమును పెంచడం. ఉపవాస దీక్షులు గుర్తుంచుకోవలసినదేమనగా ఉపవాసమనగా కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే గాకా సదా దైవ ధ్యానంలో నిమగ్నమై యుండవలెనను. త ద్వారా దైవ ప్రసన్నత మరియు ప్రాపంచిక విముక్తి లభించును. మానవుడు శారీరక ఆహారమును తగ్గించి ఆత్మకు సంతృప్తిని, సంవృద్ధిని చేకూర్చు ఆహారమును పొందడమే ఉపవాసం యొక్క వాస్తవమైన అర్థం. "

**( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 102, ఎడిషన్ 2003)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

## రమజాన్ మాసపు ప్రాముఖ్యత:

రమజాన్ మాసం అనగా విశ్వాసులు దైవభీతిని పెంపొందించుకొనుచు రాత్రింభవళ్ళు దైవరాధనలో నిమగ్నమై, సన్మార్గములో నడపమని దైవాన్ని వేడుకొనుచు, తమ జీవితంలో సత్యత, నిజాయితి, న్యాయశీలత, పరాక్రమం, సోదరభావం, అమానతు దారి, మానవ హక్కుల పట్ల గౌరవం మొ॥ వాటిని సాధించుకొను మాసం. ఈ మాసమునకు ఆధ్యాత్మిక పరముగా, చారిత్రత్మక పరముగా ఒక ప్రత్యేకత గలదు. అందులకే ముస్లింలు ఉపవాస దీక్షను పాటిస్తూ, ఈ మాసపు ప్రతిష్టను చాటి చెప్పెదరు.

వాస్తవానికి ఈ మాసపు ప్రతి పగలు ఒక పవిత్ర దినంగా మరియు ప్రతి రేయి ఒక శుభప్రధమైన రాత్రిగా చెప్పుకోవచ్చును. పగలు ప్రకాశవంతం కాగానే అసంఖ్యాకమైన భక్తులు తమ ప్రభువైన అల్లాహ్ విధేయతను, అనుగ్రహంను పొందడం కోసం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను పాటిస్తూ ధర్మబద్ధమైన జీవితపు కోరికలను, అవసరాలను కూడ విడనాడి, ఏకాంత సమయాన్ని ఏర్పర్చుకొని దైవ ధ్యానంలో లీనమైపోతారు. సంధ్యవేళ సమయంలో చీకటి పడగానే దైవాజ్ఞానుసారం ఉపవాస దీక్షను విడిచి మరుసటి దినపు దీక్ష కోసం అల్పహారం తీసుకొని దైవ సమక్షంలో నిలబడి దైవగ్రంథ పారాయణంను ఆలకిస్తూ, అతని స్తోత్రములోని మాధుర్యంను ఆస్వాదిస్తూ వారి హృదయాలను గాజు దీపాల వలే ప్రకాశింప జేసుకొనుచు రాత్రి సమయంలో తళ తళలాడే ఆకాశపు తారల వలే తమను తాము దైవ కారుణ్యంతో ప్రజ్వలింప జేసుకుంటారు.

చంద్రమాసంను అనుసరించి ఇస్లాంలో ఏర్పర్చిన మాసాలలో 9వ ది రమజాన్ మాసం. ఒక ప్రత్యేక నియమ సంకల్పంతో సూర్యోదయమునకు పూర్వం నుండి సాయకాలం సూర్యాస్తమయం వరకు పూనిన ఉపవాస దీక్షనే రోజా అంటారు. దీని నియబద్ధతే మానవునిలో పవిత్రతను పెంపొందించును.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:**

"షహర్ రమ్‌జానల్లజీ ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" ( బఖర: 186) ద్వారా రమజాన్ గొప్పదనము తెలియుచున్నది. సూఫీలు ఈ విధముగా వ్రాసిరి; ఈ మాసము హృదయకాంతులీనుటకు అనుకూలమైన మాసము. అసంఖ్యాకముగా ఈ మాసములో దైవ ప్రేరణలు కలుగుతాయి. నమాజ్ ఆత్మశుద్ధిని గావించుతుంది. ఉపవాసము హృదయాన్ని ప్రతి బింబింప జేస్తుంది. ఆత్మ శుద్ధి అనగా నీచమైన కోరికల నుండి విముక్తి పొందడం. హృదయ ప్రతి బింబం అనగా దైవ ప్రసన్నత కొరకు ఐవ ప్రేరణ ద్వారాలు తెరుచుకోవడం. అందుకే "ఉన్‌జిలా ఫీహిల్ ఖుర్ఆన్" లో ఈ విషయం దాగి యున్నది. ఉపవాసములకు అధికమైన ప్రతి ఫలం ఉన్నదనుటలో ఎలాంటి అనుమానాలకు చోటు లేదు. కాని వ్యాదులు, అవసారాలు మానవున్ని ఈ అదృష్టం నుండి వైదొలగింపజేస్తాయి.......ఒకమారు ఈ (ఫిదియా) పరిహారంను ఎందుకు నిర్ణయించారు అనే ఆలోచన నాలో కల్గిని. ఆలోచించగా అవకాశం పొందడం కోసమేనని తెలిసినది. తద్వారా ఉపవాసపు అవకాశం లభించుతుంది. దేవుని అస్థిత్వమే మనకు అవకాశం కల్పించుతుంది. కావున ప్రతీది అల్లాహ్‌నే వేడుకోవలయును. అల్లాహ్ తాలా సర్వ శక్తి వంతుడు. అతడు కోరినచో ఒక అనారోగ్యునికి కూడా ఉపవాస శక్తి ప్రసాధించును. పరిహారము యొక్క ముఖ్యోద్దేశము (ఉపవాసపు) శక్తిని పొందడం. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే లభించును. కావున నా విధానం ఏమిటనగా, ఓ దైవమా! నీ శుభములతో కూడిన మాసము ఇది. నేను దీని (ఈ మాసము) నుండి వైదొలగగలను, వచ్చే సంవత్సరము వరకు నేను సజీవంగా ఉందునో, లేదో తెలియదు. లేదా మిగిలిన ఉపవాసాలనైన పూర్తి చేస్తానో లేదో తెలియదు. కావున నాకు ఈ అవకాశమును స్వినియోగ పర్చుకొనే శక్తిని ఇవ్వమని పదే పదే అభ్యర్దించినచో అట్టి వారికి అల్లాహ్ తాలా శక్తిని ప్రసాదిస్తాడని నా విశ్వాసం.

ఒకవేళ అల్లాహ్ తాలా కోరొనచో ఇతర జాతుల వలే ఈ (ముస్లిం) జాతికి కూడ ఇలాంటి నిర్బంధము లు విధించేవాడు కాదు. కాని అతడు ఈ నిర్బంధములను ప్రయోజనం చేకూర్చడం కొరకే విధించెను. నా దృష్టిలో సరైన పద్ధతి ఏమనగా ఎప్పుడైతే మానవుడు నిజాయితి, పరిపూర్ణత, అన్యోన్యతతో కూడిన ఈ మాసము నుండి నన్ను దురదృష్ఠ వంతుడిని చేయకని దైవ సన్నిదిలో ప్రాధేయపడుతాడో అప్పుడు అల్లాహ్ తాలా అతనిని దురదృష్ఠ వంతున్ని కానివ్వడు. ఒకవేళ ఈ స్థితిలో మానవుడు రమజాన్ మాసములో అనారోగ్యమునకు గురి అయినను అతడి అనారోగ్యము అతడి పట్ల కారుణ్యమే అవుతుంది. ఎందుకనగా, ప్రతి పని యొక్క ఫలితం సంకల్పం పైనే ఆదారపడి యుండును. విశ్వాసులకు కావలసినది ఏమనగా వారు తమ అస్థిత్వం ద్వారా తమకు తామే దైవ మార్గములో సాహసవంతులుగా నిరూపించుకోవలెను. ఉపవాసాలు కోల్పొయిన వ్యక్తి హృదయంలో ఒకవేళ నేను అరోగ్యముగా ఉన్నట్లయితే ఉపవాస దీక్షను పాటించేవాడిననే హృదయ ఘోష, సంకల్పం ఉండి, అతని హృదయం ఉపవాసాల కొరకు తల్లడిల్లినచోఅట్టి వారి కొరకు దేవదూతలు ఉపవాస దీక్షలు కొనసాగించెదరు. అతని ఆవేధన మోసపూరితం కానిచో అల్లాహ్ తాలా అతనిని పుణ్యార్జితం నుండి దూరం చేయడు.

ఇది చాలా సున్నితమైన ఆంశం. ఒకవేళ ఏ వ్యక్తికైన (తన మనసు అలసత్వం వలన) ఉపవాసములు భారమైనచో, అంతేగాకుండా అతను తన ఆలోచనలలో నేను అనారోగ్యిడిని, మధ్యాహ్నపు భోజనం చేయకున్నచో నా శరీరం పరి పరి రోగాలకు నిలయమగును, ఇలా జరుగును, అలా జరుగును, అని ఊహించుకున్నచో దైవ బహుమతులను తమపై భారంగా భావించుకొనినవ్యక్తులు ఆ పుణ్యార్జితంను ఎలా పొందగలరు?. ఎవరి హృదయమైతే రమజాన్ మాసము కొరకు వేచి యుందునో, రమజాన్ వచ్చినచో నేను ఉపవాస దీక్షలను పాలించెదను అని సంతోషంలో నిండి యుందునో, అట్టి వాడు అకశ్మికంగా అనారోగ్యమునకు గురి అయ్యి ఉపవాసాలను పాటించకున్నను, అతడు ఆకాశంపై (దైవ దృష్టిలో) ఉపవాస దీక్ష బూనిన వారితో సమానమగుదురు. ఈ ప్రపంచములో చాలా వరకు సాకులు చెప్పేవారే ఉన్నారు. ఏ విధముగానైతే ప్రపంచ జనులను మోసము చేయుచున్నారో అదే విధముగా అల్లాహ్ తాలాను కూడ మోసం చేయవచ్చునని వారు భావించుచున్నారు. సాకులు చెప్పేవారు వారి అస్థిత్వం ద్వార స్వయంగా తామే సమస్యలను కొనితెచ్చుకుందురు. అంతేగాకా కారణాలను జోడించుచు వారి సమస్యలు సరైనవిగా భావించెదరు. కాని దైవ దృష్టిలో అవి సరైనవి కావు. కారణాల ఘట్టము చాలా విశాలమైనది. మానవుడు తలచినచో ఏదో ఒక కారణంను చూపించుచు జీవితమంతయు కూర్చొని నమాజ్ చేయవచ్చును. మరియు రమజాన్ ఉపవాసాలను కూడ పాటించకపోవచ్చును. కాని అల్లాహ్ సత్యవంతుల, పరిపూర్ణ స్వభావం గల వారి సంకల్పం, వారి ఉద్దేశములను తెలుసుకోగలడు. అతని హృదయంలో తపన ఉన్నదని అల్లాహ్‌కు తెలియును.అల్లాహ్ కూడ అతనికి పుణ్యఫలములను అధికముగా అందించును. ఎందుకనగా హృదయ వేదన అతి విలువైన వస్తువు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 561-564)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా అనుగ్రహము మరియు ఉపకారము వలనే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించి, వారి బైఅత్‌లో చేరినాము. మన విశ్వాసములను పెంచుటకు ఈ విషయము కారణము కావలెను. ఎందుకనగా విశ్వసించిన తరువాత మనము మన విశ్వాసము, నమ్మకములో ముందుకెళ్లనిచో ఇలా విశ్వసించడం లాభరహితమగును. నిస్సంకోచముగా, నిర్భయంగా మనము ఇస్లాం సందేశము అందించవలెను.

అదే విధముగా పరస్పర కలయికలో కూడ ఉండవలసిన ప్రామాణికం లేదు. పదవి దారులు ప్రజలతో మర్యాదతో, సత్ప్రవర్తనతో మసలుకోవడం లేదు. అనేక చోట్ల నుండి నాకు పిర్యాదులు అందుచున్నాయి. పదవిదారుల కోసం ప్రజల హృదయాలలో గౌరవ ప్రామాణికం కూడ పెరుగవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం విశ్వాసాల పరంగా సంస్కరించు సంస్థను మాత్రమే కాక అన్ని రకాల, అన్ని విధాలా ఆచరణ పరంగా సంస్కరించు సంస్థను ఏర్పాటు చేయుటకు వచ్చిరి. కనుక ఈ కోణంలో మనమందరము దీనిని పొందుటకు ప్రయత్నించుచున్నామా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

ఈ రోజు నేను వినిన మాటలను ఇప్పటి వరకు ఏ ముస్లిం నాయకుడు కూడ మాకు తెలుపలేదు. ఇస్లాం శాంతియుత ధర్మమని, కరుణను కల్గిన ధర్మమని నాకు ఈ రోజే తెలిసినది. అంతేగాకా ఇస్లాం ధర్మము పొరుగు వారి హక్కులను కూడ నెరవేర్చును అనే విషయం కూడ నాకు ఇక్కడికి వచ్చినాకే తెలిసినది.

ఈ రోజే నాకు ఇస్లాం ధర్మ స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, ఇస్లాం ప్రారంభ కాలపు చరిత్ర కూడ తెలిసినది. ఇతరుల హక్కులను చెల్లించుటకు ఇస్లాం ఎంత శ్రద్ధను కనబర్చుతుందో ఈ విషయంను కూడ నేను ఈ రోజే తెలుసుకున్నాను. ఈ విషయాలన్నింటిని ఒకవేళ ప్రపంచము అర్థం చేసుకున్నచో ప్రపంచమంతయు శాంతిప్రదముగా , సోదర భావంతో యుండును.

నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాహిత్యమును చదివితేనే నిజమైన విద్య, ఇస్లాం స్వచ్ఛమైన చిత్రము లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నిర్ణయించిన తీర్మాణములే ఇప్పుడు నిజమైన తీర్మాణములు. వారి సాహిత్యమును అనుసరించి జమాఅత్ ఖలీఫాలు విశ్లేషించిన విశ్లేషణలే ఇప్పుడు నిజమైన విశ్లేషణలు. వాటిని చదివి తమ విద్యను పెంచుకోగలరు. ఈ కాలములో నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిరి. మనము ఈ విషయమును సదా గుర్తుంచుకోవలెను. కనుక వారు చెప్పినదే సత్యము, ఇస్లాం స్వచ్ఛమైన బోధన. అందుకే ఇతరుల పుస్తకాలు, ఫిఖా పుస్తకములు, గత పూర్వపు ఇమాముల పుస్తకాలు అభ్యసించినంత మాత్రమున మేధావులుగా భావించుకోకూడదు. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను చదువనంత వరకు మీరు విద్యావంతులు కాలేరు.

మీరు నా హస్తమున బైఅత్ చేశారు, నన్ను మసీహ్ మౌవూద్, నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా నమ్మారు. ఇలా నమ్మిన తరువాత నా ఏదేని నిర్ణయము లేదా కార్యము గురించి మనసులో దురాలోచన లేదా అయిష్టత కలిగినచో తమ విశ్వాసమును గురించి చింతించుము. అనుమానములను, ఆపోహలను కల్గించు విశ్వాసము ఏ మాత్రం ప్రయోజనము చేకూర్చలేవు. అందుకే ఒకవేళ నీవు మనస్పూర్తిగా నేను మసీహ్ మౌవూద్ నని, నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా అని మీరు నమ్మినచో మీ ఆలోచనలను ప్రక్కకు పెట్టి నేను చేసిన ఆదేశము, కార్యమును తు.చ. పాటించగలరు. చెప్పినది మౌనముగా నమ్ముము. అతని నిర్ణయములను గౌరవించుము. తద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర మాటలకు గౌరవము, గొప్పతనము ఇచ్చిన వారగుదురు. అతడే మీ ఇమాం అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సాక్ష్యము సరిపోవును. అవతరించే మసీహ్ మౌవూద్ మీకు ఇమామ్, నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా అగునని అవి సంతృప్తి కలిగించును. ఇప్పుడు సంతృప్తి కలుగనిచో మరెప్పుడు కలుగును.

ప్రపంచములో వ్యవహారములన్నియు ప్రాపంచికముగా మారినప్పుడు, ధర్మము కనుమరుగు అవుచున్నప్పుడు, అధికులు ప్రాపంచికత కోసం ధర్మమును విస్మరించినప్పుడు అవతారులు అవతరించెదరు. వారిని సన్మార్గములో పెట్టేదరు. మొత్తానికి మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి ప్రపంచ సంస్కరణ బాధ్యతను తీసుకున్నాము.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 ఏప్రిల్ 2017 (21 షహాదత్ 1396 హి.ష) తేదీన ఫ్రాంక్ ఫొర్ట్ , జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తఆలా అనుగ్రహం మరియు ఉపకారం వలనే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించి, వారి బైఅత్‌లో చేరినాము. మన విశ్వాసములను పెంచుటకు ఈ విషయము కారణము కావలెను. ఎందుకనగా విశ్వసించిన తరువాత మనము మన విశ్వాసము, నమ్మకములో ముందుకెళ్లనిచో ఇలా విశ్వసించడం లాభ రహితమగును. నిస్సంకోచముగా, నిర్భయంగా మనము ఇస్లాం సందేశము అందించవలెను.

ముస్లిముల ప్రస్తుత పరిస్థితిని బట్టి, పీడనము, అశాంతిని ముస్లిములకు అంటగట్టు చున్నందున ఇస్లాం గురించి ఎక్కువగా మాట్లాడకూడదని కొన్ని సార్లు యువతి, యువకులకు ఇరువురికి ఆలోచన కలుగవచ్చును. చాలా మంది ప్రచారం చేయుటలో ముందుంటారు. లెటరిచర్స్ పంపిణి చేయడంలో చాలా మంది యువతి, యువకులు పాల్గొన్నారని నాకు నివేధిక ద్వారా తెలుస్తుంది. కాని కొందరు ఏదో రకముగా ఒక రకమైన మనోవేధనకు గురి అవుచున్నారు. వారు ముసల్మానులే అనబడుదురు. ఎందుకనగా వారు ముస్లిములే. కాని తమను గూర్చి ఎంత గర్వముగా ప్రచారం చేసుకోవలెనో అంత స్థాయిలో వారు ప్రచారం చేసుకోవడం లేదు. వాస్తవానికి ఇతర ముస్లిముల స్థితిని చూచి ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచానికి చూపుటకు మనకు మరింత ధైర్యము కలుగవలెను. ఎందుకనగా ముస్లిముల ప్రస్తుత స్థితి ఇందుకు సత్యనిదర్శనము. ముస్లిములు సత్యమును వీడుటకు, అశాంతి, పీడనము ఏర్పడుటకు, నామమాత్రపు విద్యావంతులు ఇందుకు బాధ్యుల గుదురు, ప్రాపంచికము ముస్లిములను జయించును, అప్పుడు మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అవతరించి ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచానికి చూపునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసియుండిరి. అహ్మదీయులమైన మనము ఆ మసీహ్ మౌవూద్‌ను విశ్వసించాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాం నిజమైన బోధనను, దాని అందమును మనకు చూపినందున వాటిని మనము ఆచరిస్తున్నాము. కావున మనము ఏ విధమైన ఆవేదనకు గురి కాకూడదు.

అదే విధముగా కొందరు ఈ పాశ్చాత్య దేశాలలో స్థిరపడి ప్రాపంచిక ప్రభావమునకు లోనై పూర్తిగా ప్రపంచమును సాధించుటలోనే నిమగ్నమై పోయారు. కేవలం మాట పూర్వకముగానే వీరు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చెదమని వాగ్దానము చేయుదురు. వాస్తవానికి వారి నడవడిక వారి ప్రతిజ్ఞకు పూర్తి భిన్నముగా నుండును. మన అహ్మదీయులు ఇక్కడి ప్రజలతో కలసి మెలసి ఉంటూ ఇతరులకు ఉత్తమ సుగుణాలను చూపుటలో చాలా వరకు ముందంజలో ఉన్నారు. కాని ఆరాధనల విషయంలో మరియు అల్లాహ్ హక్కులను నెరవేర్చు విషయంలో ఒక అహ్మదీయుని ప్రామాణికంనకు అనుగుణమైన ప్రామాణికంను వారు కల్గి ఉండడం లేదు.

అదే విధముగా పరస్పర కలయికలో కూడ ఉండవలసిన ప్రామాణికం లేదు. పదవి దారులు ప్రజలతో మర్యాదతో, సత్ప్రవర్తనతో మసలుకోవడం లేదు. అనేక చోట్ల నుండి నాకు పిర్యాదులు అందుచున్నాయి. పదవిదారుల కోసం ప్రజల హృదయాలలో గౌరవ ప్రామాణికం కూడ పెరుగవలెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కేవలం విశ్వాసాల పరంగా సంస్కరించు సంస్థను మాత్రమే గాక అన్ని రకాల, అన్ని విధాలా, ఆచరణ పరంగా సంస్కరించు సంస్థను ఏర్పాటు చేయుటకు వచ్చిరి. కనుక ఈ కోణంలో మనమందరము ఆ మార్పును పొందుటకు ప్రయత్నించుచున్నామా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

జర్మనీలో మన మస్జిద్‌లు పెరిగిన కొలది, మన జమాఅత్ సంస్థానములు అధికమైన కొలది జమాఅత్ పరిచయం కూడ నలుమూలల వ్యాపించును. అప్పుడు ప్రజలు విమర్శన కోణంతో మనలను చూసెదరు. నేడు కూడ ఈ విధముగానే చూస్తున్నారు. మన సంఖ్య పెరిగినప్పుడు ప్రపంచములో మన పరిచయం కూడ పెరుగుట సహజమే. ప్రపంచములో పరిచయం పెరిగినప్పుడు విమర్శణ ధోరణి కూడ పెరుగును. పెరుగుచున్నది. కనుక మనలోని ప్రతి ఒక్కరు తమ ఆచరణ ప్రామాణికాన్ని మెరుగు పరచుకోవలెనని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ ఉద్ధేశమును పూర్తి చేయవలెనని ఈ సందర్భము మనతో ఆశించుచున్నది.

99.9 % అహ్మదీయులు ఈ దేశాలలో వారి స్వీయ ప్రతిభ వలన స్థిరపడలేదను విషయమును నేను పదే పదే మీకు గుర్తుచేయుచున్నాను. కేవలం అహ్మదియ్యత్ వలనే ఇది సాధ్యమైనది. కావున ఇక్కడికి వచ్చి జీవనం కొనసాగించు ప్రతి అహ్మది కూడ అహ్మదియ్యత్ యొక్క ఒక నిశబ్ద ప్రచారకుడే. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఇక్కడి అధిక అహ్మదీయుల ఉత్తమ నడవడిక, పరస్పర అనుబంధాల వలన జమాఅత్ యొక్క మంచి ప్రభావం ప్రజలపై పడుతుంది. ఫలితముగా అనేక సందర్భాలలో ప్రజలు ఈ విషయమును వెల్లడిస్తుంటారు.

గత కొద్ది రోజుల నుండి జర్మనీలోని వివిధ నగరాలలో మస్జిదుల ప్రారంభోత్సవము, మస్జిదుల శంకుస్థాపన కార్యక్రమములు చేపట్టబడినవి. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజలు జమాఅత్‌ను గూర్చి తమ అభిప్రాయలను వెల్లడించారు. అక్కడి పాలన యంత్రాంగము, రాజకీయ నాయకులు కూడ తమ అభిప్రాయాలను వెల్లడించడం జరిగినది. వారి అభిప్రాయాలను పరిశీలించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన స్థానిక అహ్మదీయుల మంచి ప్రభావము స్థానిక ప్రజలపై గలదని వారి మాటలతో స్పష్టమగుచున్నది. అయినా కూడా ఇస్లాం నిజమైన పరిచయం స్థానిక ప్రజలలో చేరుకోవలసినంతగా చేరుకోలేదని నేను భావిస్తున్నాను. ఎందుకనగా ఈ కార్యక్రమాలలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను గూర్చి నేను చేసిన ప్రసంగాలను ఆలకించిన తరువాత సభికులలో అనేకులు ఇలాంటి ఇస్లాం నిజమైన బోధనలను గూర్చి మాకు ఏ మాత్రం తెలియవని, ఈ బోధనలన్నియు మా దృష్టిలోకి ఏనాడు రాలేదని, ఇస్లాంను గూర్చి కేవలం మీడియా చూపిన చిత్రమే మాకు తెలుసునని వారిలో అనేకులు నిస్సంకోచముగా తమ అభిప్రాయాలను వెల్లడించిరి.

మరల వారిట్లు తెల్పిరి, కొందరు అహ్మదీయులతో మాకు మంచి స్నేహం ఉన్నది, వారు మమ్ము ఈ కార్యక్రమానికి ఆహ్వానించగా, వారి ఆహ్వానాన్ని స్వీకరిస్తూ మేము ఈ కార్యక్రమానికి హాజరైనాము. కాని మా మదిలో మాత్రం మా రక్షణ గూర్చిన ఆవేదనయే యుండెను. ఒకరితో వ్యక్తిగతముగా పరిచయం పెంచుకోవడం, వారితో అనుబంధాన్ని పెంచుకోవడం వేరు విషయం. కాని జమాఅత్ కార్యక్రమాలకు ఆహ్వానించడం, జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయడం వేరొక అంశం. కావున ప్రజలు ఇతడు నా మిత్రుడు, వ్యక్తి గతంగా చాలా మంచివాడు, కాని జమాఅత్ పరంగా వీరు ఎలాంటి వారో తెలియదు, బహుశా వీరు కూడ ఉగ్రవాదులై యుండవచ్చును కదా? అని సంశయిస్తూంటారు. అందుకోసం వారు తమ రక్షణను గూర్చి ఆందోళన చెందుతుంటారు. ఒకవేళ మనము ముస్లింల సమావేశాలలో పాల్గొనుటకు వెళ్ళినచో అక్కడ ఎలాంటి పరిస్థితులు నెలకొనునో తెలియదు, ఉగ్రమూకల దాడులకు కూడ బలి కావచ్చును, ఇవి ప్రపంచీకులలో తలెత్తుతున్న ఆందోళనలు. మరి కొందరు మాత్రం మేము మీ సమావేశాలలో పాల్గొనడం వలన మీ ప్రసంగాలు వినడం వలన ఇస్లాంను గూర్చిన చెడు ఆలోచనలన్నియు మా మదిలో నుండి దూరమైనాయి. అంతేగాకా మీ ప్రసంగం వలన ఇస్లాం శాంతియుత ధర్మమని, ప్రేమాభిమానాలను వ్యాపింపజేయు ధర్మమని మాకు తెలిసినదని, కొంత మంది పనులను ఇస్లాంకు ముడి పెట్టకూడదని నాతో భేటి అయిన సమయంలో తమ అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు.

నేను తెల్పినట్లు ఇక్కడ కూడ మరియు ప్రపంచములో వివిధ దేశాలలో నెలకొల్పబడుచున్న కార్యక్రమాలలో కూడ ఇలాంటి వారు మనకు తారస పడుతుంటారు. పై విధముగా తమ అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు. ఇక్కడ కూడ కొందరు మీ ప్రసంగము ఆలకించిన తరువాత ఇస్లాంను గూర్చి మా మదిలో ఉన్న చెడు అభిప్రాయాలన్ని దూరమవడమే కాకుండా ఇకపై ఏ రోజైన ఏదేని ధార్మిక సమావేశాలలో పాల్గొన దలచినచో కేవలం అది అహ్మదియ్య జమాఅత్ కార్యక్రమాలలోనే పాల్గొనవలెననే అభిప్రాయము కూడ ఏర్పడినది. మన నుండి ఇస్లాం బోధనలు విన్న తరువాత ప్రజల ఆలోచనలు ఏ విధముగా మార్పు చెందినవో తెల్పు కొందరి అభిప్రాయాలను మీకు వినిపించెదను.

బహుశా మెదటి మస్జిద్ వాల్డ్ షట్ ప్రాంతానికి చెందినది. అక్కడికి విచ్చేసిన ఒక మిత్రుడు సైమన్ క్లాస్ ఈ విధముగా తెలుపెను. ఇస్లాంను గూర్చి నా భావాజాలం నేడు పూర్తిగా మారినది. జిహాద్ యొక్క వాస్తవికత కూడ నాకు నేడే తెలిసినది. జిహాద్‌ను గూర్చిన ఈ వాస్తవికతను ఆలకించిన తరువాత జిహాద్ పదంను గూర్చి బయపడకూడదు. అందులో ఎలాంటి భయం లేదు. నేను ఇక్కడికి రాక ముందు బహుశా నాపై ఉగ్ర దాడులు జరుగవచ్చుననే ఆలోచనలతో నేను భయపడుచుంటిని, అందుకోసమే నాకు ఆహ్వానం అందిన తరువాత రాకూడదని నిర్ణయించుకున్నాను. కాని నా మిత్రుడొకరు గతంలో జమాఅత్‌ను గూర్చి ఇంటర్‌నెట్ ద్వారా తెలుసుకొని, జమాఅత్ కార్యక్రమాలకు చెందిన కొన్ని వీడియో క్లిప్‌లను చూసి జమాఅత్‌ను గూర్చి ఒక మంచి అభిప్రాయమును కల్గి యున్నాడు కావున నేను అతనికి వాస్తవమును వివరించగా అతడు వీరు చాలా మంచివారు, శాంతిని కోరుకునే వారు, కావున వారి కార్యక్రమాలకు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండ వెళ్లవచ్చునని నాకు సలహా ఇచ్చెను. అయినా కూడ నాలో భయం మాత్రం దూరం కాలేదు. కాని నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఎందుకనగా నేను ఈ రోజు ఈ కార్యక్రమములో పాల్గొనడం వలన మీరు ప్రాణాలు తీసేవారు కాదు, ప్రాణాలు పోసేవారని తెలుసుకున్నాను. మానవ సేవ కార్యక్రమాల ద్వారా, ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారా మీరు జీవితాలను ప్రసాదిస్తు న్నారని నేను గ్రహించగలిగాను.

మరొక అతిథి డాక్టర్ ఫ్రాన్సెస్ గారిట్లు తెల్పిరి: నేడు ద్వేషంతో కాకుండ ప్రేమతో వ్యాప్తిచెందు ఇస్లాంను నేను చూసాను.

రెండవ మస్జిద్ ప్రారంభోత్సవంలో ఒక మహిళ అతిథి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించినది: ఈ రోజు నేను వినిన మాటలను ఇప్పటి వరకు ఏ ముస్లిం నాయకుడు కూడ మాకు తెలుపలేదు. ఇస్లాం శాంతియుత ధర్మమని, కరుణను కల్గిన ధర్మమని నాకు ఈ రోజే తెలిసినది. అంతేగాకా ఇస్లాం ధర్మము పొరుగు వారి హక్కులను కూడ నెరవేర్చును అనే విషయం కూడ నాకు ఇక్కడికి వచ్చినాకే తెలిసినది.

మరొక సీరియన్ ముస్లిం మన కార్యక్రమములో పాల్గొనెను. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. ఈ రోజు నా కోసం ఎంతో ఉద్వేగంను కల్గించిన రోజు, ఇక్కడకు రాక ముందు అహ్మదీయులు ముస్లింలు కారని, వారి ఖుర్‌ఆన్ కూడ ఇతర ముస్లింల ఖుర్‌ఆన్‌కు భిన్నముగా యుండునని కూడ కొందరు నాకు తెల్పిరి. కాని అవన్నియు అవాస్తవమని నాకు ఈ రోజు తెలిసినది. అంతేగాకా అహ్మదీయుల ఖుర్‌ఆన్ ఇతర ముస్లింలు

పఠించు ఖుర్‌ఆన్‌యేనని, వాటిలోని ఆదేశాలనే అహ్మదీయులు పాటించెదరని, ఇతర ముస్లింల వలే వీరు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని విశ్వసించెదరని కూడ నేను తెలుసుకున్నాను. వర్తమాన ఖలీఫా గారితో భేటి అయినందున బహుశా నేను కూడ త్వరలో అహ్మదీయునిగా మారుటలో ఎలాంటి సంశయంలేక పోవచ్చునని కూడ తెల్పిరి.

ఇలాంటి అభిప్రాయాలనే ఇక్కడి మస్జిద్ శంకుస్థాపన సమయంలో విచ్చేసిన కొందరు అతిథులు వెల్లడించిరి. అదే విధముగా మార్గ్‌బర్గ్‌లో కూడ వెల్లడించిరి. మార్గ్‌బర్గ్ విశ్వవిద్యాలయ ఉప కులపతి గారిట్లు తెల్పిరి. ప్రస్తుతం నేను ఎంతో భావోద్వేగంనకు గురైనాను. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఖలీఫా గారి ప్రసంగం ఆలకించిన తరువాత, ప్రత్యేకించి రెండు రకాల స్వర్గములను గూర్చి ప్రసంగించిన విషయం అనగా ఈ ప్రపంచములో గల స్వర్గం, పరలోకమునకు చెందిన స్వర్గంను గూర్చి నేను చాలా ప్రభావితుడినైనాను. పరలోక స్వర్గమునకు మార్గదర్శనం చేయు ఇహలోక స్వర్గమును ఏ విధముగా పొందగలము అనే విషయంను గూర్చి వారు ఎంతో కూలంకుశంగా ప్రసంగించిరి. ఈ రోజే నాకు ఇస్లాం ధర్మ స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, ఇస్లాం ప్రారంభ కాలపు చరిత్ర కూడ తెలిసినది. ఇతరుల హక్కులను చెల్లించుటకు ఇస్లాం ఎంత శ్రద్ధను కనబర్చుతుందో ఈ విషయంను కూడ నేను ఈ రోజే తెలుసుకున్నాను. ఈ విషయాలన్నింటిని ఒకవేళ ప్రపంచము అర్థం చేసుకున్నచో ప్రపంచమంతయు శాంతి ప్రథముగా , సోదర భావంతో యుండును. ఈ మహిళ అతిథి ఎంతగా భావోద్రేకములకు గురైనదనగా, వారిని కలసిన వారందరితో ఏడ్చుచూ ఇంతకు మించి నేనేమి మాట్లాడలేను, మాట్లాడుటకు నాకు శక్తి లేదని తెల్పిరి.

ఒక క్రైస్తవ మహిళ ఒక ముస్లిం కార్యక్రమములో పాల్గొనిరి. వాస్తవానికి వారికి ఇస్లాంను గూర్చి ఏమాత్రం పరిచయం లేదు, ఇస్లాం బోధనలను గూర్చిన అవగాహన లేదు, వారికి ఎలాంటి అవగాహన లేదని, వారు సత్యము కోసం అన్వేషించు చున్నారని ఇక్కడి అమీర్ గారు కూడ నాకు తెల్పిరి. వారు ఉప కులపతి, విద్యావంతురాలు, అయినా కూడ వారు నా ప్రసంగంను విన్న తరువాత ఎంతో భావోద్రేకములకు గురి అయినారు. వారి భావాలను అదుపులో పెట్టుకోలేక పోయిరి. ఇలాంటి సుందరమైన ఇస్లాం బోధనలు ఉండగా మనము ఏ విషయంలో కూడ మనోవేదనకు గురి కాకూడదు, ఏ విధముగా కూడ కలత చెందరాదు.

మరొక మహిళ ఈస్తర్ గారిట్లనిరి. ఏ ప్రశ్నలను నేను నా హృదయములో పెట్టుకొని నేనిక్కడికి వచ్చానో వాటన్నిటికి మీ ఖలీఫా గారు సమాధానము లిచ్చారు. రేపు ఎవరైనా ఒకరు ఇస్లాం పేరున ఉగ్రవాద దాడి జరిపినచో నేనిక్కడ విన్న ఇంత అందమైన విషయములను ప్రజలు మరచిపోయి, ఈ శాంతియుత సందేశమును విస్మరించి, ఉగ్రదాడిని గూర్చే చర్చించెదరని నేను భయపడుచున్నాను, బాధ పడుచున్నాను.

ఈ భావములు ప్రజల హృదయాలలో జన్మించుచున్నవి. ఈ విధముగానే అనేకులు చర్చించుకొంటున్నారు. పలు చోట్ల ఈ విధమైన చర్చలే జరుగుచున్నవి. ఆ మహిళ పేర్కొనట్లు ఇస్లాం యొక్క సుందరమైన ఈ బోధనలను విస్మరిస్తున్నారు. ఇదే వాస్తవము. ఇలాగే జరుగుచున్నది. ఇస్లాం స్వచ్ఛమైన చిత్రము ఎన్నడు ప్రపంచానికి కనబడకూడదనే మీడియా ఆశించుచున్నది. అందుకే ప్రేమ, అనురాగము, సంధితో కూడిన సందేశము, దైవ హక్కులు, ప్రజల హక్కులను చెల్లించు సందేశమును వ్యాపింపజేయుటకు మనము కృషి చేయవలెను.

కొందరు బుద్ధిహీనులు, నామమాత్రపు ముస్లిములు ఇస్లాం పేరున చేయుచున్న ప్రతికూల విషయములకు బదులు, మనము అనుకూల బోధనలను ప్రపంచానికి చాటి చెప్పవలెను. ఈ కార్యక్రమాలకు హాజరైన ప్రముఖులతో, ప్రజలతో సంప్రదింపులు కొనసాగించవలెను. వారు ఎందుకు ప్రభావితులైనారు?, అందుకు గల కారణాలేమిటి?, చివరికి మనము కూడ ఇతర ముస్లింల వలే పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠిస్తున్నాము. మనము కూడ ఇతర ముస్లింల వలే నమాజులు సల్పుచున్నాము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించబడిన ధర్మశాస్త్రమునే మనము విశ్వసించుతాము. వారి (స) ని అంతిమ ప్రవక్తగా స్వీకరిస్తాము. అందుకు గల కారణం ఏమిటనగా, మనము హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించాము. వారు (అ) ఇస్లాం యొక్క వాస్తవికతను మన ముందు విపులీకరించి వినిపించిరి. కావున ఈ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేయవలసిన అవసరం నేడు అహ్మదీయులమైన మనపై గలదు.

కావున ఎక్కడైతే మనము మన అంతరాత్మను సంస్కరించు కోవలసియుండునో అక్కడే వారి (అ) రచనలను ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింప జేయవలసిన అవసరము మనకు గలదు. ఇది కేవలం మన కర్తవ్యమే కాదు, మన బాధ్యత కూడ అని గుర్తుంచుకోవాలి.

నేను ముందుగా తెల్పినట్లు మార్గ్‌బర్గ్‌లో మస్జిద్‌కు శంకుస్థాపన చేయడం జరిగినది. అక్కడికి వచ్చిన అతిథులలో విశ్వ విద్యాలయాలకు చెందిన ప్రొఫేసర్లు, విద్యార్థులు, ఉపకులపతులు కూడ గలరు. వారిలో కొందరి అభిప్రాయాలను నేను పైన వివరించాను. అక్కడి విశ్వ విద్యాలయంలో ఇస్లామియాత్ మరియు అరబి బోధించే ఇద్దరు మిసర్ ప్రొఫేసర్లు కూడ వచ్చిరి. నేను ప్రశ్నించగా వారిలో ఒకరు ఇస్లామియాత్‌లో ఇస్లాం తత్వజ్ఞానమును బోధిస్తున్నానని సమాధానం ఇచ్చిరి. అందుకు నేను మీరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచించిన ఇస్లాం తత్వజ్ఞానంను చదివినారా? అని ప్రశ్నించగా, లేదని మరల సమాధానం ఇచ్చిరి. అందుకు ఆ పుస్తకమును తప్పకుండా చదువుము, లేనిచో మీరు ఎన్ని రకాల పుస్తకాలను చదివిన కూడ ఇస్లాం తత్వజ్ఞానంను గూర్చి మీకు పూర్తి అవగాహన లభించదని నేను వారికి తెల్పితిని. అన్నింటికన్న ఆశ్చర్యకరమైన విషయం ఏమిటనగా, మన జాతీయ ప్రచురణ సెక్రటరి గారు వారిని తీసుకవచ్చిరి. గతంలో వీరు వారివురిలో ఒకరికి విద్యార్థిగా కూడ ఉండిరి. వారు ఏ శాఖకు చెందిన వారు, ఏమి బోధించుచున్నారు అనే విషయములు తెలిసిన కూడ వారికి ఈ పుస్తకములను అందించ లేకపోయారు. మొత్తానికి వెంటనే ప్రొఫేసర్లకు ఇస్లాం తత్వజ్ఞానం పుస్తకమును అందించమని మన సెక్రటరీలను ఆదేశించగా, ప్రొఫేసర్లు మాకు పుస్తకములు అందినవని కృతజ్ఞతలు చెత్పుచూ వ్రాసిన లేఖ నిన్ననే నాకు అందినది. అరబి భాషలో గల పుస్తకమును వారికి పంపినచో బాగుండేది. తమ మాతృభాషలో పుస్తకము అందించినచో చాలా వరకు వారికి ప్రయోజనం చేకూరును. ఈ పుస్తకమును చదివిన తరువాతనే మాకు ఇస్లాంను గూర్చిన వాస్తవికత తెలిసినదని ఎంతో మంది అరబ్బులు ఈ పుస్తకమును గూర్చి నాకు వ్రాసినారు. ఎందరో క్రైస్తవ మిత్రులు, ఇతరులు కూడ ఈ పుస్తకమును చదివిన తరువాతయే మా జీవితం మారినదని కూడ నాకు లేఖలు వ్రాస్తుంటారు. కీ॥ శే॥ గౌ॥ ముస్తఫా సాబిత్ గారు మన జమాఅత్‌లో ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిన విద్యావంతులు. వారికి ఎంతో విజ్ఞానం గలదు, ఇస్లాంను గూర్చి కూడ వారికి ఎంతో విజ్ఞానం గలదు. వారు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించుటలో ఈ పుస్తకమే ఒక ప్రత్యేక బాధ్యతను నెరవేర్చినది. అందుకే విద్యావంతులు తారస పడినప్పుడు వారికి ఈ పుస్తకమును తప్పక బహుకరించవలెను.

గత పండితులు, విద్వాంసులు లేదా గత ఇమాములు, దైవ మిత్రుల ప్రస్థావనము చదివినందున తమ విద్య చాలా పెరిగినది, తమ విద్యకు ఎవరు పోటీగా రాలేరని విశ్వ విద్యాలయాలలో చదువుకునే కొందరి విద్యార్థులకు ఆలోచన కలుగవచ్చును. ఈ కీటకము ఎవరి మెదడులోనైనా యున్నచో దానిని తొలగించుకోవలెను. గత విద్వాంసులు, దైవ మిత్రులను ఇక వీడుము. నేడు


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్

Love for All Hatred for None

9949356387
9949146660

మస్రూర్ హోటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



SEELIN®
TYRE SAFETY SYSTEM

R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352

Prevent Punctures For Tyres with Tubes and Tubeless

RS TRADERS

Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాహిత్యమును చదివినప్పుడే నిజమైన విద్య, ఇస్లాం స్వచ్ఛమైన చిత్రము లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నిర్ణయించిన తీర్మాణములే ఇప్పుడు నిజమైన తీర్మాణములు. వారి సాహిత్యమును అనుసరించి జమాఅత్ ఖలీఫాలు విశ్లేషించిన విశ్లేషణలే ఇప్పుడు నిజమైన విశ్లేషణలు. వాటిని చదివి తమ విద్యను పెంచుకోగలరు. ఈ కాలములో నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిరి. మనము ఈ విషయమును సదా గుర్తుంచుకోవలెను. కనుక వారు చెప్పినదే సత్యము, ఇస్లాం స్వచ్ఛమైన బోధన. అందుకే ఇతరుల పుస్తకాలు, ఫిఖా పుస్తకములు, గత పూర్వపు ఇమాముల పుస్తకాలు అభ్యసించినంత మాత్రమున మేధావులుగా భావించుకోకూడదు. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను చదవనంత వరకు మీరు విద్యావంతులు కాలేరు.

ఈ కాల సంస్కరణ కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను అల్లాహ్ తఆలా పంపినప్పుడు వారికి నేరుగా విద్యను కూడ ప్రసాదించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక చోట ఇట్లనిరి. విశ్వసించిన వ్యక్తి సందేహమునకు లోను కాకుండా తన విశ్వాసము నుండి నమ్మకము, విజ్ఞానము వరకు అభివృద్ధి చెందవలెను కాని, మరల సందేహించు స్థాయికి చేరుకోకూడదు. సందేహించడం ప్రయోజనమును చేకూర్చదని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా స్వయముగా తెల్పుచున్నడు, " **ఇన్న జన్న లా యుఘినీ మినల్ హఖ్ఖి షైఅన్** " (యూనుస్: 37) అనగా ఆపోహలు, సందేహములు వాస్తవమునకు పోటిగా నిలువలేవు. నమ్మకమే మానవున్ని సఫలీకృతుడిని చేయును. నమ్మకము లేనిదే ఏమి సాధించలేరు. ఒకవేళ మానవుడు అనుక్షణం సందేహించడం ప్రారంభించినచో ఒక్కక్షణం కూడ ప్రపంచములో జీవించలేడు. విషం ఉండవచ్చునని అతడు నీళ్ళు కూడ త్రాగలేడు, ప్రాణం తీసే విష పదార్థం ఉండవచ్చునని బయటి తిండి కూడ తినకపోవచ్చును. అలాంటప్పుడు అతడు ఏ విధముగా జీవించగలడు. ఇదొక స్పష్టమైన ఉదాహరణ. దీని ద్వారా మానవుడు ఆధ్యాత్మిక పరంగా కూడ ప్రయోజనం పొందవచ్చును. మీరే స్వయముగా ఆలోచించగలరు. మీ హృదయాలను పరిశీలించుకోగలరు. మీరు నా హస్తముపై బైఅత్ చేశారు, నన్ను మసీహ్ మౌవూద్, నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా నమ్మారు. ఇలా నమ్మిన తరువాత నా ఏదేని నిర్ణయము లేదా కార్యము గురించి మనసులో దురాలోచన లేదా అయిష్టత కలిగినచో తమ విశ్వాసమును గురించి చింతించుము. అనుమానములను, ఆపోహలను కల్గించు విశ్వాసము ఏ మాత్రం ప్రయోజనము చేకూర్చలేదు. అందుకే ఒకవేళ నీవు మనస్ఫూర్తిగా నేను మసీహ్ మౌవూద్ నని, నిర్ణయాధికారి, న్యాయమూర్తి నని మీరు నమ్మినచో మీ ఆలోచనలను ప్రక్కకు పెట్టి నేను చేసిన ఆదేశము, కార్యములను తు.చ. పాటించగలరు. చెప్పినది మౌనముగా నమ్ముము. అతని నిర్ణయములను గౌరవించుము. తద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర మాటలకు గౌరవము, గొప్పతనము ఇచ్చిన వారగుదురు. అతడే మీ ఇమాం అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సాక్ష్యము సరిపోవును. అవతరించే మసీహ్ మౌవూద్ మీకు ఇమామ్, నిర్ణయాధికారి, న్యాయమూర్తిగా అగునని అవి సంతృప్తి కలిగించును. ఇప్పుడు సంతృప్తి కలుగనిచో మరెప్పుడు కలుగును. ఒకవైపు విశ్వాసమును ప్రకటిస్తూ మరోవైపు మీ హృదయపు ఒక కోణంలో అనుమానంను కల్గియున్నచో ఈ విధానం మంచిది కాదు. ఒకవేళ నేను సత్యవంతుడిని కానిచో వెళ్ళిపోమ్ము, సత్యవంతున్ని అన్వేషించుము. ఈ సమయంలో మరొక సత్యవంతుడు మీకు లభించడని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ఒకవేళ మరో సత్యుడు లభించనిచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకిచ్చిన హక్కును నేను అడుగుచున్నాను. నన్ను తిరస్కరించిన వారు, నాపై ఆరోపణలు చేయువారు నన్ను సరిగా గుర్తించలేదు. కాని నన్ను స్వీకరించి, నాపై అనుమానంను కల్గియున్న వ్యక్తి చాలా దురదృష్టవంతుడు. అతడు చూపు ఉన్నా గ్రుడ్డివాడు. వాస్తవమేమనగా అనుమానములు కూడ మానవుని స్థాయిని దిగజార్చును. అందుకే హజ్రత్ ఈసా (అ) ఇలా తెలుపెను " ప్రవక్త తన స్వస్థలములో తప్ప మరెక్కడ అవమానమునకు గురి కాడు". దీని ద్వారనే స్వస్థలస్తులతో ఎన్నెన్ని బాధలను ఎదుర్కొవలసి యుండునో ఈ విషయముతోనే మనకు అర్థమవుచున్నది. మొత్తానికి ప్రవక్తలతో ఇదొక సాంప్రదాయము కొనసాగుతూ వస్తున్నది. కావున మేము కూడ ఈ సాంప్రదాయము నుండి ఎలా వేరు కాగలము."

కావున అహ్మదియ్యత్‌పై ఆరోపణలు చేయువారు లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ఆరోపణలు చేయువారు అనగా వారి కులస్తులే వారిని తిరస్కరించిరి. అంతేగాకా అహ్మదీయులకు వ్యతిరేకముగా ముస్లిమేతరులని తీర్మాణం చేసిరి. ఇందులో అరబ్బులు గలరు. ఇతర జాతుల వారు కూడ గలరు. ప్రతి జాతిలో, ప్రతి ప్రాంతములో అవతార పురుషులు ఎప్పుడు అవతరించినా కూడ ముందుగా వారి సన్నిహితులే వారిని తిరస్కరించారనుటకు ఈ ఆధారము చాలును. వారు (అ) ఇట్లనిరి " అందుకే వ్యతిరేకులు మమ్మును గూర్చి ఎన్ని ఆరోపణలు చేసినా కూడ వాటిని మేము ఈ సాంప్రదాయము ప్రకారమే ఆలకించుతూ వచ్చాము." వాస్తవానికి ఒక అవతారపురుషుని మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క సత్యతతకు ఇదే ఒక బలమైన నిదర్శనము. ఎందుకనగా అల్లాహ్ తాలా యొక్క ప్రవక్తలకు ఇదొక సాంప్రదాయము. వారిట్లు తెల్పిరి: " **మా యాతిహిం మిర్రసూలి ఇల్లా కానూ బిహీ యస్తాజివూన్**" ( యాసీన్: 31) అనగా ఏ ప్రవక్తైన వారి జాతి వద్దకు వచ్చినప్పుడు వారు వారిని పరిహసించే వారు. అతనిని గూర్చి హేళన చేసేవారు. మరల వారిట్లనిరి: " ఎంత విచారకరం! ఒకవేళ వీరు సత్ససంకల్పముతో నా వద్దకు వచ్చినచో దేవుడు నాకు చూపిన అద్భుతములను నేను వారికి చూపేవాడిని. దేవుడు స్వయముగా వారిని అనుగ్రహిస్తూ, వారికి వాస్తవమును తెలియ జేసేవాడు. కాని వారు ఈర్ష్య, అసూయతో నిండి యుండిరి. నేను ఇప్పుడు వారికి ఏ విధముగా వాస్తవమును తెలియజేయగలను." కాని నమ్మినవారమైన మనము అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకోవలెను. ప్రాపంచికములో పడకూడదు. ఈ ప్రపంచము తాత్కాలికమైనదే. కనుక మనము పరలోకము గురించి చింతించవలెను. సదుద్దేశముతో సత్యాన్వేషణ కొరకు వచ్చినచో మంచి నిర్ణయములు లభించును. కాని చాడీలు, దురుద్దేశము ఆశించినప్పుడు ఏమియును లభించదు. "మానవుడు ఎప్పుడైతే స్వచ్ఛతతో సత్యమును అన్వేషించునో అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభించును. కాని


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027



**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

దురుద్దేశము, ఆట పట్టింపు వారి లక్ష్యమైనచో ఏ సమస్యకు పరిష్కారము లభించదు. మసీహ్ మౌవూద్ అవతరించినప్పుడు అతన్ని అసత్యుడు, మూర్ఖుడు, ధర్మమును మార్చుచున్నాడని ఆరోపించబడునని కూడ ఇబ్నె అరబి నామముతో హుజజుల్ కిరామహ్‌లో వ్రాసియున్నది. ఇప్పుడు అలాగే జరుగుచున్నది. ఇటువంటి ఆరోపణలు నాపై చేయబడుచున్నవి. తన స్వంత ఆలోచన పుస్తకమును మూసివేసి, స్వంత తాత్పర్యములు చెప్పడం మానినప్పుడే మానవుడు ఇటువంటి ఆలోచనల నుండి మోక్షము పొందును. వాటన్నిటిని ప్రక్కకు పెట్టి, ఇతడు సత్యుడా? కాదా? అని ఆలోచించవలెను. ఇతడు సత్యుడా? కాదా? అని ఆలోచించుచు అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెను. ఇంకా వారిట్లనిరి. నిశ్చయముగా కొన్ని విషయములు స్పష్టముగా యుండును. కాని సందేశహరులను విశ్వసించిన వారు ఒక సమయము వరకు మంచి ఆలోచన, సహనము, స్థిరత్వముతో నిరీక్షింతురు. అనంతరం అల్లాహ్ తఆలా వారికి వాస్తవమును తెలుపును.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అనుచరులు ప్రశ్నించకుండా ఎవరో వచ్చి ప్రశ్న వేయాలని నిరీక్షించేవారు. లేనిచో తాము స్వయముగా మౌనము పాటించుచు కూర్చునేవారు. ప్రశ్నించుటకు సాహసించేవారు కాదు. నాకు తెలిసిన మహా గొప్ప పద్ధతి ఏమనగా ప్రవక్తలను గౌరించవలెను. ప్రవక్త పట్ల గౌరవ మర్యాదలు తెలియని వ్యక్తి నాశనమయ్యే అవకాశం గలదు.

**( మల్ఫూజాత్ సంపుటి 3, పుట 73-75)**

అందుకే దురాలోచన కలిగి వుండకూడదని తమ వారికి కూడ వారు ఉపదేశమిచ్చిరి. అనవసరంగా ప్రశ్నలు అడగకూడదు.

ముందుగా మనము గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఏ విషయములోను మనము సంకోచించవలసిన అవసరం లేదు. కొన్ని విషయములలో మహానులు, దైవ మిత్రుల అభిప్రాయములు భిన్నంగా యున్నను, తీర్మాణములు ప్రతికూలముగా యున్నను అవి ఈ నిర్ణయాధికారి, న్యాయమూర్తి ఎదుట ప్రాధాన్యత రహితమైనవనని గుర్తుంచుకొనుము. ఆ దైవజనులు వారి కాలంలో ఇస్లాం ధర్మమునకు సేవలందించారు. గత పూర్వీకులు తమ తమ సామార్ధ్యమునకు అనుయికూలముగా సమాజంను కాపాడుతూ వచ్చారు. కాని నేడు ఖాతముల్ ఖులఫా, ఖాతముల్ ఔలియా, తుది కాలపు ముజద్దిద్, నిర్ణయాధికారి, న్యాయమూర్తి అవతరించినప్పుడు అతని నిర్ణయములు, అతని విద్యే సరైనవి, ఇస్లాంను గురించి అతను చెప్పినదే నిజమైనది. ఇతరములన్నియు పొరపాటే. మనము బైఅత్ చేసిన విషయమును పూర్తి చేయవలెను. ఈ విషయమును గుర్తుంచుకోగలరు. నేడు ప్రపంచము స్వీకరించే ఇస్లాం బోధనలు కూడ ఇవే. నేను ముందు తెల్పినట్లుగా ప్రజలు మనలను ఎందుకు ఇష్టపడుచున్నారు?. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నేర్పించిన ఇస్లాం బోధలను మనము ప్రపంచములో వ్యాపింప జేయుచున్నాము. అందుకు కావలసిన కొన్ని ఉదాహరణలను నేను మీ ముందు ప్రస్తావించాను. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో గలవు.

అదే విధముగా గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందించిన సాహిత్యము, పుస్తకములను చదువవలెను, తద్వారా విద్యను పొంది నిజమైన ఇస్లాంను గురించి మనము ఇతరులకు చెప్పవచ్చును. కావున కేవలం మనము మాత్రమే ఆ సాహిత్యమును చదవకుండా మనతో సన్నిహిత్యంగా ఉన్న ఇతరులతో కూడ చదువించవలెను. అంతేగాకా సహృదయుల వరకు వారి (అ) సాహిత్యమును అందజేయవలెను. రోజు వారి సమస్యలలో, విషయములలో ఈ సూచనలనే తప్పనిసరిగా మనము ఇవ్వవలెను.

కనుక ప్రతి అహ్మదీ వారి సాహిత్యము నుండి తాను స్వయముగా ప్రయోజనము పొందుచూ, ఇతరులకు కూడ ప్రయోజనంను చేకూర్చవలెను. ప్రపంచము ఏమనుకొనునని మనము చింతించవలసిన అవసరం లేదు. ముస్లిమేతర ప్రపంచం, లేదా ప్రాపంచికతలో మునిగిన ప్రజలలో మన గూర్చి ఎలాంటి ఆలోచనలు కల్గునో అని మనము భయపడకూడదు. ప్రపంచములో వ్యవహారములన్నియు ప్రాపంచికముగా మారినప్పుడు, ధర్మము కనుమరుగు అవుచున్నప్పుడు, అధికులు ప్రాపంచికత కోసం ధర్మమును విస్మరించినప్పుడు అవతారులు అవతరించెదరు. వారిని సన్మార్గములో పెట్టెదరు. మొత్తానికి మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి ప్రపంచ సంస్కరణ బాధ్యతను తీసుకున్నాము. అందుకే మనకు వ్యతిరేకత కూడ ఎదురవ్వును. ప్రాపంచీకులు తమ స్వప్రయోజనాల కోసం, మనో ఉల్లాసం కోసం చట్టాలను రూపొందించెదరు. ఒకవేళ వారి చట్టాలు దేవుని ఆదేశాలకు భిన్నముగా ఉన్నచో మనము చట్ట పరిదిలో ఉంటూ ప్రపంచ సంస్కరణకు శ్రీకారం చుట్టవలెను. వారిని సన్మార్గములో నడిపించుటకు ప్రయత్నించవలెను. ఇందులో భయపడవలసిన అవసరంగాని, మనో వేధనకు గురి కావలసిన అవసరం కాని ఏమి లేదు, వివేకంతో తమ బాధ్యతలను నిర్వర్తించవలెను.

మొత్తానికి మనము భయపడవలసిన అవసరం లేదు. ధర్మము దేనిని తప్పు అనునో దానిని మనము కూడ తప్పు అని అనవలెను. ఈ విషయమును ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. అధిక ప్రశ్నలడగడం వలన సంపూర్ణ విధేయత సాధ్యము కాదు. అందుకే అధిక ప్రశ్నలు వేయకూడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధించారు. సందర్శకుల మనసులో గల ప్రశ్నలను బట్టి సమాధానము చెప్పే సామర్థ్యము ప్రవక్తలలో యుండును. నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సాధారణ దాసున్ని, మా మనసులో గల ప్రశ్నలకు మీరు సమాధానములు ఇచ్చారని నా గురించే చాలా మంది అంటారు. కావున ప్రవక్త ఆలోచన శక్తి ఇంకా ఎంతో గొప్పగా యుండును. వారు చాలా సున్నితముగా సూక్ష్మ విషయాలకు కూడ సమాధానమిత్తురు. అందుకే సమాధానము లేదని భావించకూడదు. సమాధానములు గలవు. కాని విశ్వసించేవారు కూడ విధేయత ఉన్నత ప్రమాణములు కలిగియుండవలెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని సంపూర్ణముగా అనుసరించిరి. సంపూర్ణ విధేయతను కనబర్చిరి. ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా పేర్కొనిరి.

**(సేకరణ: ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 586)**

వారు ( ప్రథమ ఖలీఫా గారు) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమావేశాలలో కూర్చునేవారు కాని తలను వంచుకొని కూర్చునేవారు. ఏనాడు కూడ వారు ప్రశ్నించలేదు, ఏమి మాట్లాడేవారు కాదు. ప్రశ్నించేవారు వచ్చినచో వారి ప్రశ్నల నుండి ప్రయోజనం పొందేవారు. లేదా వ్రాసుకునేవారు. మరికొన్ని సందర్భాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలుపే ఉపదేశాలను ఎంతో శ్రద్ధతో వినేవారు. వాటిని గుర్తుంచుకునే వారు.

నేను ముందుగానే మీకు తెల్పినాను, ఇస్లాం ధర్మములో కొన్ని ప్రశ్నలకు సమాధానం లేవని భ్రాంతి చెందరాదు. అన్ని ప్రశ్నలకు సమాధానంలు గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి రచనలలో, ఉపదేశాలలో ఆయా ప్రశ్నలన్నింటికి సమాధానాలు ఇచ్చారు. అందుకోసమే వారి రచనలను చదువలెనని నేను గతంలో కూడ తెలిపాను, నేడు కూడ తెల్పుచున్నాను. ఇస్లాం ఖ్యాతిని ప్రపంచములో చాటుటకు మనము తప్పకుండా






EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 25 MAY 2017 Issue No. 21

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

వారి రచనలను చదువవలెను. ధర్మ సమ్మతమైన సమస్యలు గాని, రోజు వారి సమస్యలు గాని, విజ్ఞాన పరమైన సందేహాలు గాని వాటన్నింటికి సమాధానాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలలో మనకు లభించును. వారి ఖలీఫాలు ఆయా అంశాలను విపులీకరించి తెలుపడమైనది. కావున మనము ఈ అంశాల వైపు శ్రద్ధను కనబర్చవలెను. అందుకే వాటిని చదువుచూ, అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక సార్లు తమ జమాఅత్‌ను వారెలా యుండాలో, వారి విశ్వాస స్థితి ఎలా యుండాలో ఉపదేశించారు. ఒక చోట వారు తమ బైఅత్ చేసిన వారినుద్దేశించి ఇట్లు తెలిపారు.

" నేటి కాలంలో సమాజంచాలా వరకు చెడిపోయినది. అనేక రకాల దురాచారములు ఎన్నో రకాల చెడులు తలెత్తినవి. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తానను ఒప్పందము అల్లాహ్ తఆలా ఆస్థానములో చేయు ఒప్పందము. కనుక దీనిని మరణించేవరకు పాటించవలెను. అల్లాహ్ తఆలా ఇష్టానుసారము దైవ భీతి కలిగియుండుము. ఈ కాలము ఎంతో క్లిష్టమైనది. దైవ ప్రకోపము అవతరించుచున్నది. తమను తాము అల్లాహ్ తఆలా ప్రీతి మేరకు సిద్ధము చేసుకున్న వారే తమ ప్రాణము, తమ కుటుంబము, తమ సంతానమును కనకరించుకొందురు." నేడు ఆందోళనకరంగా మారుచున్న ప్రపంచ స్థితిగతుల దృష్ట్యా అందరు అల్లాహ్ తఆలాను ఆశ్రయించవలసిన అవసరమున్నది. " మానవుడు ఆహారమును భుజించును. ఎప్పటి వరకైతే తనకు కావలసినంత ఆహారమును సేకరించడో అప్పటి వరకు అతని ఆకలి దూరం కాదు. అలాంటప్పుడు అతను ఒక ముద్దను ఆరగించినచో అతని ఆకలి తీరునా?. ఎప్పటికి తీరదు. అంతేగాకా అతడు కేవలం ఒక చుక్క నీటి బొట్టును తన గొంతులో వేసుకున్నంత మాత్రమున అతని దప్పిక తీరదు. పైగా ఆ ఒక్క చుక్క వేసుకున్నను అతడు మరణించును. ఆరోగ్య పరిరక్షణకు ఎప్పటి వరకైతే తనకు కావలసినంత ఆహారమును, నీటిని ఆరగించి సేవించడో అప్పటి వరకు అతడు తన ప్రాణమును కాపాడుకోలేడు. ఈ పరిస్థితియే మానవుని ధార్మిక విషయంలో ఎదురవ్వును. ఎప్పటి వరకైతే అతని ధార్మికత అతనిని కాపాడు స్థాయికి చేరదో అప్పటి వరకు అతడు రక్షించబడడు. ధార్మికతను, దైవభీతిని ఎంతగా పెంచుకోవలెననగా, ఏ విధముగానైతే ఆకలి దప్పికలను తీర్చుకొనుటకు కావలసినంతగా ఆహారము, నీటిని సేకరించునంతగా వాటిని కూడ సేకరించవలెను. అల్లాహ్ తఆలా కొన్ని విషయములను విశ్వసించకపోవడం అతని మాటలన్నిటిని విశ్వసించక పోవడమే అగునని గుర్తుంచుకొనుడు. ఒక భాగము షైతాన్‌ది, మరో భాగము అల్లాహ్‌దైనచో అల్లాహ్ తఆలాకు పొత్తు ఇష్టము లేదు. అల్లాహ్ తఆలా వైపు రావడం కోసమే అతడు ఈ విధానమును ఏర్పర్చెను. వాస్తవానికి అల్లాహ్ వైపు రావడం చాలా కష్టతరమే, ఒక రకంగా మరణమే. కాని ఇందులోనే జీవితము లభించును. తమలో నుండి షైతాన్ భాగమును తీసి పారవేసిన వ్యక్తి పవిత్రుడు. అతని గృహము, మనసు, నగరము అన్ని చోట్ల శుభము అందించబడును. కాని అతని వంతులో కొంచెం వచ్చినచో శుభము కలుగదు. బైఅత్ వాగ్దానం ఆచరణాత్మకముగా లేనప్పుడు అట్టి బైఅత్‌కు విలువయే లేదు. ఏ విధముగానైతే ఒక వ్యక్తి ముందు నీవు అనేక విషయాలను గూర్చి చర్చించి వాటిని ఆచరణాత్మకముగా నెరవేర్చనిచో ఆ వ్యక్తికి నీతో ప్రీతి ఏర్పడనట్లుగానే దేవుని విషయంలో కూడ ఇలానే జరుగును. అతడు అందరికన్న పౌరుషం గలవాడు. ఒకవైపు నీవు అతని పట్ల విధేయతను ప్రదర్శిస్తూనే మరొక వైపు అతని శత్రువు పట్ల విధేయతను చూపడం సాధ్యమగునా?. ఇలాంటి వారినే దాంభికులందురు. మానవుడు ఈ విషయంలో పరులను గూర్చి ఆలోచించరాదు. చివరి క్షణం వరకు తన వాగ్దానంపై కట్టుబడి యుండాలి. చెడు రెండు రకాలు, ఒకటి దేవునితో ఇతరులను సాటివారిగా చేయడం, అతని స్థాయిని గ్రహించకపోవడం. అతనిని ఆరాధించుటలో, అతనికి విధేయుడగుటలో అశ్రద్ధను కనబర్చడం. రెండవది అతని భక్తుల పై కనికరం చూపకపోవడం. వారి హక్కులను చెల్లించకపోవడం, ఇలా రెండు రకాల చెడులు ఉండకూడదు. దేవుని విధేయతను ప్రదర్శించుము, దానిపై స్థిరముగా యుండుము. బైఅత్ సమయంలో నీవు చేసిన వాగ్దానములను పూర్తి చేయుము, వాటిపై స్థిరముగా యుండుము. దేవుని భక్తులను బాధించకుము, పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో పఠించుము. దాని ఆదేశములను ఆచరించి చూపుము. అన్ని రకాల హేళనలను, అసభ్యకర సంభాషణల నుండి అపవిత్రమైన సమావేశాల నుండి పూర్తిగా దూరముండుము. ఐదు పర్యాయములు నమాజ్ సల్పుము. మొత్తానికి అల్లాహ్ తాలా ఏ ఆదేశమును కూడ నీవు వీడకుము. శరీరమును, హృదయమును అన్నిరకాల ఈర్ష్యల నుండి, అసూయల నుండి పవిత్రము చేసుకొనుము. ఈ విషయాలనే అల్లాహ్ తాలా మీ నుండి ఆశించుచున్నాడు.

**( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 75-76, ప్రచురణ 1985, లండన్)**

కావున మనము ఎంత వరకు అపవిత్ర, సంస్కారహీనత గల సమావేశాల నుండి దూరముగా యున్నామో నేడు మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. మేము ఏకేశ్వరునిపైనే విశ్వాసాన్ని కల్గియున్నామని, సంస్కారహీనమైన సమావేశాల నుండి దూరముగా యున్నామని అనేకులు ప్రకటణలు చేసుకొందురు. కాని గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, నమాజ్‌ల నుండి, ఆరాధనల నుండి మనలను దూరం చేయు ఇంటర్ నెట్, టీవి లేదా మరేదైనా కార్యక్రమములన్నియు అపవిత్ర సమావేశా లనబడును.

కావున ఇంత సూక్ష్మముగా తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఐదు పర్యాయముల నమాజ్‌లను స్థాపించమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేకమైన శ్రద్ధతో మనకు ఉపదేశించిరి. సామూహికముగా, సమయానుకూలముగా, క్రమం తప్పకుండా, సల్పవలెను. ఈ విషయంలో కూడ ఆత్మపరిశీలన చేసుకోవలెను. ఈ విషయంలో ఇచట కూడ నాకు బలహీనతలే కనిపిస్తున్నాయి. దుఆలు చేయుమని నాకు లేఖలు వ్రాస్తుంటారు, కాని మీరు దుఆలు చేయుచున్నారా?, నమాజ్‌లు సల్పుచున్నారా?, క్రమం త్పకుండా సల్పుచున్నారా? అని ప్రశ్నించినచో ప్రతి కూల సమాధానం వచ్చును. లేదా ప్రయత్నం చేయుచున్నామని సమాధానం వచ్చును. కావున దుఆ చేయమని కోరుకునే వారిలోనే తమ బాధను దూరం చేసుకోవాలనే తపన లేనిచో వారి కోసం దుఆ చేసే వారిలో ఆ తపన ఎందుకు కల్గుతుంది. స్వయముగా దుఆలు చేయుచున్నచో ఇతరుల దుఆలు సహాయమును చేకూర్చును. ఈ విషయమునే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి.

**( సహీ ముస్లిం, కితాబుస్వలాతు బాబ్ ఫజలుస్సుజూద్ హదీస్ 1094)**

అదే విధముగా నేను ముందుగా సంక్షిప్తముగా తెల్పినట్లు సామాజిక పరమైన చెడు అలవాట్లు గలవు, అనగా కొందరిలో పరస్పరం సోదర భావం, ప్రేమానురాగాలు, ఆప్యాత అనుబంధాల ప్రామాణికము కూడ చాలా తక్కువ గలదు. మరి కొందరిలో అసూయ, ద్వేషం కూడ ఉన్నాయి. కావున తమ లోపాలను సరి చేసుకొనుటకు ప్రయత్నించవలెను. అంతేగాని ఇతరుల లోపాలను అన్వేషించకూడదు. తమను సంస్కరించుకొన్నచో ఇతర పాపములు కూడ దూరమగును. నేను అన్ని విధాలా పవిత్రున్ని అని ఎవరు ప్రకటన చేయలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన హక్కును మనము చెల్లించువారమగుదుము గాక! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz